# K.B.N. COLLEGE (A): VIJAYAWADA

## AN AWARENESS PROGRAMME

On

## DO NOT BECOME ADDICTED TO DRUGS

## ORGANIZED BY

## NSS UNITS

The NSS units of Kakaraparthi Bhavanarayana College in collaboration with Vijayawada Police Task Force Division organized an awareness Programme against drug abuse on 6th October 2021. Dr. K. V. Srinivasa Rao, who was the Chief Guest at the event, said that young people are addicted to cannabis and other drugs which resulted in sudden deaths. They are thus causing untold suffering to their families. Students should note how humiliating their family, who are very high up in the society. He said consuming and possessing many narcotics like marijuana and cocaine was also a big crime. They are seriously influencing the society by consuming these and are concerned that they are in danger of becoming separatist forces.

Leading Psychiatrist Dr. Indla Vishal Reddy said most of the youth between the ages of 20 and 22 are addicted to the drug. Those who are addicted to drugs are more likely to lose discretion and become more desperate to get it. Students are gradually becoming addicted to them if they start consuming them for the first time. Leading Psychologist Dr. T.S. Rao said the youth should set goals and try to achieve them.

The meeting was presided over by Dr. V. Narayana Rao, Principal of the College. Task Force ACP Sri V.S.N Verma, College Secretary Sri T. Srinivasu and others addressed the function. NSS Programme Officer V. Seshagiri Rao, J. Panduranga Rao, Sri D. Pavan Kumar, Vice-Principal P.L.Ramesh and other Faculty members Dr. J.V. Chalapathi Rao, D. Hemachandra Rao and others participated.

# మత్తుతో జీవితం చిత్తు

## అడిషనల్ డీసీపీ డాక్టర్ కేవీ శ్రీనివాసరావు

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): విద్యార్థులు మత్తుకు బానిసలై తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని విజయవాడ సిటీ పోలీస్ టాస్క్‌ఫోర్స్ విభాగ అడిషనల్ డీసీపీ డాక్టర్ కేవీ శ్రీనివాసరావు తెలిపారు. టాస్క్‌ఫోర్స్, కేబీఎన్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగాల ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ కేవీ శ్రీనివాసరావు మాట్లాడుతూ యువత గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసలై వారి కుటుంబాలను తీరని మానసిక క్షోభకు గురి చేస్తున్నారన్నారు. సినీ నటుడు షారూక్‌ఖాన్ తనయుడు ఇటువంటి కేసులో అరెస్ట్ చేయటం ద్వారా సమాజంలో ఎంతో ఉన్నతంగా ఉన్న వారి కుటుంబం ఎంతగా అవమానానికి గురైందో విద్యార్థులు గమనించాలని సూచించారు. గంజాయి, కొకైన్ వంటి అనేక మత్తు పదార్థాలు సేవించటం, వాటిని కలిగి ఉండటం పెద్ద నేరమేనన్నారు. వీటిని సేవించటం ద్వారా సమాజాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నారని, వారు సంఘ విద్రోహ శక్తులుగా మారే ప్రమాదముదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఇండ్ల విశాల్‌రెడ్డి మాట్లాడుతూ యువతలో 20 నుంచి 22 సంవత్సరాల మధ్య ఉన్న యువత అధికంగా ఈ మత్తుకు బానిసలవుతున్నారని చెప్పారు. మత్తుకు అలవాటు పడిన వారు విచక్షణను కోల్పోవటమే కాకుండా దానిని పొందేందుకు ఎంతకైనా తెగించే విధంగా తయారవుతారన్నారు.




మాట్లాడుతున్న అడిషినల్ డీసీపీ, టాస్క్‌ఫోర్స్ కమిషనర్ కేవీ శ్రీనివాసరావు

విద్యార్థులు వాటిని మొదటిసారిగా సేవించటం మొదలు పెడితే క్రమంగా వాటికి బానిసలైనట్లేనన్నారు. అందువలనే వాటిని రుచి చూడటానికి, వాటిని సేవించే వారికి దూరంగా ఉండాలని కోరారు. ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ టీఎస్ రావు మాట్లాడుతూ యువత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించేందుకు ప్రయత్నించాలన్నారు. విద్యార్థి జీవితం చాలా విలువైనదన్నారు. మత్తు జీవితాన్ని చిత్తు చేస్తుందన్నారు. సభకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు అధ్యక్షత వహించారు. టాస్క్‌ఫోర్ ఏసీపీ వీఎస్ఎన్ వర్మ, కళాశాల కార్యదర్శి తూనుకుంట్ల శ్రీనివాస్ తదితరులు ప్రసంగించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ -1 ప్రొగ్రామ్ ఆఫీసర్ వీఎస్‌రావు స్వాగతం పలకగా, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పీఎల్ రమేష్ వందన సమర్పణ చేశారు. అధ్యాపకులు జె.పాండురంగారావు, జేవీ చలపతిరావు, డి. హేమచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Thu, 07 October 2021
https://epaper.sakshi.com/c/63592558